నమస్తే తెలంగాణ DISTRICT SUPPLEMENT

# కామారెడ్డి

గురువారం 2 నవంబర్ 2023
THURSDAY, NOVEMBER 2, 2023
KAMAREDDY
పేజీలు PAGES : 12




వేల్పూర్‌లో సీఎం కేసీఆర్ బహిరంగ సభ ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న మంత్రి వేముల

# జిల్లాకు గులాబీ బాస్

## నేడు వేల్పూర్‌కు, రేపు ఆర్మూర్‌కు..

**ఉద్యమ** వారధి, సంక్షేమ సారథి సీఎం కేసీఆర్ నేడు, రేపు నిజామాబాద్ జిల్లాలో పర్యటించనున్నారు. వేల్పూర్, ఆర్మూర్‌లో నిర్వహించనున్న ప్రజా ఆశీర్వాద సభల్లో పాల్గొననున్నారు. బీఆర్ఎస్ అభ్యర్థులు వేముల ప్రశాంత్‌రెడ్డి, జీవన్‌రెడ్డి తరఫున ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నారు. గురువారం వేల్పూర్ ఎక్స్ రోడ్‌లో నిర్వహించనున్న కేసీఆర్ సభకు మంత్రి వేముల ఆధ్వర్యంలో భారీ ఏర్పాట్లు చేశారు. లక్షలాదిగా జనం స్వచ్ఛందంగా తరలిరానున్న ఈ కార్యక్రమం కోసం గ్యాలరీలు, వేదిక సహా ఏర్పాట్లన్నీ పూర్తయ్యాయి. మధ్యాహ్నం 2 గంటలకు హెలికాప్టర్‌లో వేల్పూర్‌కు రానున్న సీఎం.. ప్రజలనుద్దేశించి ప్రసంగించనున్నారు. బీఆర్ఎస్ పాలనలో చేసిన పనులు, మరోసారి అధికారంలోకి వస్తే చేయబోయే పనులను వివరించనున్నారు.

–కమ్మర్‌పల్లి/వేల్పూర్, నవంబర్ 1

వివరాలు 3 లో



సభలో మాట్లాడుతున్న మంత్రి కేటీఆర్

వివరాలు 4 లో...

**కామారెడ్డికి** వచ్చి కేసీఆర్ ముందు తొడ కొట్టుడు అంటే పోచమ్మ ముందు పొట్టేలును కట్టేసినట్లేనని మంత్రి కేటీఆర్ అన్నారు. పౌరుషాల గడ్డ కామారెడ్డిలో కాంగ్రెసోడు, బీజేపోడు ఎగిరెగిరి పడుతుండ్రు. వారికి తెలంగాణ పౌరుషం చూపాలని పిలుపునిచ్చారు. భిక్కనూరు, దోమకొండలో బుధవారం నిర్వహించిన బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు. కేసీఆర్ పోటీకి దిగడంతో షబ్బీర్ అలీతో పాటు బీజేపీకి చెమటలు పడుతున్నాయన్నారు. 9వ తారీఖున నిర్వహించనున్న కేసీఆర్ సభ దద్దరిల్లాలని, అది చూసి ప్రతిపక్షాలు దడుసుకోవాలే అని అన్నారు. అవతలి పార్టీల వాళ్లనామినేషన్ విత్ డ్రా చేసుకునేలా భారీగా రావాలని పిలుపునిచ్చారు.

– నిజామాబాద్, నవంబర్ 1 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)/ కామారెడ్డి/దోమకొండ/భిక్కనూర్

## పౌరుషం చూపాలె..

# ప్రతిపక్షాలకు దడ పుట్టాలె..

- 9న కేసీఆర్ సభను చూసి ప్రతిపక్షాల్లో వణుకు పుట్టాలె
- ఐటీ, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ పిలుపు
- భిక్కనూర్, దోమకొండ కార్యకర్తలతో భేటీ
- ఢిల్లీ దొరలకు, తెలంగాణ ప్రజలకు మధ్యనే పోరు
- ధూం ధాం పుట్టిన కామారెడ్డిలో ప్రతిపక్షాలోళ్లు ఎగిరెగిరి పడుతుండ్రు
- వాళ్ల డిపాజిట్లు గల్లంతు చేయాలన్న కేటీఆర్
- కేసీఆర్ నామినేషన్ ఖర్చులకు రూ.50వేలు ఇచ్చిన కోనాపూర్ ప్రజలు





బీఆర్ఎస్‌లో చేరినవారికి కండువా కప్పుతున్న ఎమ్మెల్యే జాజాల

# అభివృద్ధికి ఆకర్షితులై బీఆర్ఎస్‌లోకి వలసలు

- ఎమ్మెల్యే జాజాల సమక్షంలో పార్టీలో చేరికలు

8

# మరోసారి ఆశీర్వదించండి

- సుగ్గికి వచ్చిన వారిని నమ్మకండి
- జుక్కల్ ఎమ్మెల్యే హన్మంత్ షిండే
- మద్నూర్ మండలంలో ప్రచారం

-వివరాలు 8 లో..



ఎమ్మెల్యే షిండేకు మంగళ హారతి పడుతున్న మహిళ